# ఆగమాగం ఓటేస్తే రైతు బతుకు ఆగమే!

# కర్షకులపై కక్ష

- 10 హెచ్‌పీ మోటర్లతో రైతుపై ఆర్థికభారం
- రేవంత్ వ్యాఖ్యలపై రైతన్న ఆగ్రహం
- 3 గంటల కరెంట్‌పై కర్షకుల కన్నెర
- కాంగ్రెస్ పాలనొస్తే ఘోస తప్పదని హెచ్చరిక
- 24 గంటల కరెంట్ బాగంటున్న కర్షకులు

## మూడు గంటలు ఏ మూలకూ చాలదు..

కాంగ్రెస్ ఇస్తామంటున్న మూడు గంటల కరెంటు ఏ మూలకు చాలదు. రేవంత్‌రెడ్డి వ్యవసాయంపై అవగాహన ఉండి మాట్లాడుతుండో లేదో నాకైతే తెల్వదు. మూడెకరాలకు మూడు గంటల్లో నీరు పారండం సాధ్యం కాదు. మామూలుగా 3 హెచ్‌పీ, 5హెచ్‌పీ మోటర్లు వాడుతుంటేనే కరెంటు సరిపోవడం లేదు. అట్లాంటిది 10 హెచ్‌పీ మోటార్లు ఏసుకుంటే కరెంటు ఎట్లా సరిపోతది. 10 హెచ్‌పీ మోటర్‌తో నీటి ప్రెసర్ ఎక్కువ ఉంటది. పొలంలో నీటిని మల్లించుకోవడానికి వీలు కాదు. నీళ్లు కూడా వృథా అయ్యో అవకాశం ఉంది. బీఆర్‌ఎస్ ప్రభుత్వం 24 గంటల ఉచిత విద్యుత్ ఇస్తుంది. కాంగ్రెసోళ్ల మాట ప్రకారం మూడు గంటలు కరెంటిస్తే పంటలు ఎండి పోవల్సిందే.మీరు ఇయ్యరు.. మరొకరిని ఇయ్యనియ్యరు.. ఇదెట్ల.రైతులకు ప్రభుత్వం ఎంత సహాయం చేస్తే రాష్ట్రానికి అంత మేలు జరుగుతుంది. ఉచిత విద్యుత్ మీద లేనిపోని మాటలు చెప్పి రైతుల ను మోసగించడం మంచి పద్ధతి కాదు.



**- గోపాల్, సంకాపురం, అయిజ మండలం**

## 10 హెచ్‌పీ మోటర్లంట.. ఇది అయ్యే పనేనా?



కాంగ్రెస్ పార్టీ వాళ్లకు వ్యవసాయంపై కనీస అవగాహన లేదు. రైతులు 10 హెచ్‌పీ మోటర్లు పెట్టుకోవాలంట ఇది అయ్యే పనేనా. అసలు 10 హెచ్‌పీ మోటర్లకు భూగర్భజాలాలు సహకరి స్తాయా? ఇంత అంటే ఇంత కూడా వ్యవసాయం, రైతులపై అవగాహన లేనివాళ్లకు పాలన అప్పగిస్తే ఇంక మా పని అయిపోయినట్లే. ఇప్పుడు బీఆర్‌ఎస్ సర్కార్ ఇస్తున్న 24గంటల కరెంటుతో పంటలు మంచిగ పండించు కుంటున్నం. కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నప్పుడు కరెంట్ సరిగ్గ ఉండకుండె. ఇప్పుడు వాళ్లే 3గం టల కరెంట్ చాలంటున్నరు. 10 హెచ్‌పీ మోటర్లతో రెండు, మూడు గంటల్లోనే పొలాన్ని తడపొచ్చని అంటున్నరు. ఇది సాధ్యం కాని పని. ఎందుకంటే వ్యవసాయబోర్లకు కేవలం 3 లేదా 5 హెచ్‌పీ మోటర్లనే బిగించుకుంటరు. 10హెచ్‌పీ మోటర్లతో నీటిని గుంజితే ఒక్కసారిగా బోర్లలో నీళ్లు ఇంకిపోయే ప్రమాదం ఉంది. 10 హెచ్‌పీ మోటర్ విలువ మార్కెట్లో రూ.70వేల నుంచి రూ.లక్ష వరకు ఉంది. ఇది రైతులకు సాధ్యమయ్యే పనికాదు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే మాకు మళ్లీ కష్టాలు తప్పవు. గతంలో పడిన కష్టాలను ఈ తొమ్మిదేళ్లలో మర్చిపోయాం. కాంగ్రెస్‌కు ఓటేసి మళ్లీ గుర్తుకు తెచ్చుకోలేం. అధికారం కోసం కాంగ్రెసోళ్లు ఏది పడితే అది మాట్లాడుతున్నరు. ఆ మాటలు వింటుంటే నవ్వొస్తుంది. ఒక్కసారి అధికారం ఇవ్వండని అడుగుతున్నారు. మరి ఇన్నేండ్లు ఏం చేసింండ్రు. అలా అడగడానికి సిగ్గు ఉండాలి. మేము మళ్లీ మోసపోవడానికి సిద్ధంగా లేం. కచ్చితంగా కారు గుర్తుకు ఓటేసి, వేయించి కేసీఆర్‌కు అండగా ఉంటాం.

**-రమేశ్‌రెడ్డి, రైతు ,ఈర్లబండ గ్రామం, కేటీదొడ్డి మండలం**

## మూడు సాల్లు కూడా తడువవు



మేం సారవంతమైన నల్లరేగడి భూములు, ఎక్కువగా కమర్షియల్ పంటలను సాగు చేస్తాం. కాంగ్రెస్ వాల్లు చెప్పే 3గంటల కరెంటుతో కనీసం మూడు సాల్లు కూడా తడువవు. సాగు మీద అవగాహన లేనోళ్ల మాటలు నమ్మితే మేము నట్టేట మునగాల్సిందే. కరెంటు ఎప్పుడు ఇస్తరో ఎప్పుడు తీస్తరో తెల్వదు. 3 గంటల కరెంటిస్తే రైతులంతా ఒకేసారి మోటర్లు ఆన్ చేస్తే అవి కాలిపోతయి. నాకున్న భూమిలో మిర్చి పంట వేసేవాణ్ణి. మోటర్లు కాలిపోతే బాగు చేయించుకోవడానికి వెళ్తే టైం, పైసలు వేస్ట్ అయ్యేవి. అంతలోపు పంటలు ఎండిపోతయి. అప్పట్లో కరెంటు సరిగ్గా ఇవ్వక పంటలు ఎండిపోయి చాలా నష్టపోయా. విత్తనాలు నాటిన నుంచి ఆరుగాలం కష్టించి పని చేసి చేతికొచ్చే సమయంలో నీళ్లు లేక పంటలు ఎండగొట్టుకున్నాం. భూగర్భ జలాలు ఉండేవి కావు. ఇలా చాలా ఏళ్లు నష్టపోయాం. 10హెచ్‌పీ మోటర్లు బిగించుకోవాలంటే తలకు మించిన భారమైతది. 5హెచ్‌పీ మోటర్లే సరిపోతయి. తెలంగాణలో కేసీఆర్ సారు ఇస్తున్న 24 గంటల కరెంటుతో మాకు నీరు ఎప్పుడు అవసరమైతే అప్పుడు వెళ్లి పంటకు పారిస్తున్నం. పంటలు బాగా పండుతున్నాయి. 10హెచ్‌పీ మోటర్లు మాకు అవసరం లేదు. ఈ పదేండ్లలో మేము కరెంటు కష్టాలను చూసి ఎరగం. మాకు 24గంటల కరెంటుతో చాలా సౌకర్యంగా ఉంది. కాంగ్రెసోళ్లు చెప్పే మూడుగంటల కరెంటు దేనికి సరిపోదు. వాళ్ల మాయమాటలు నమ్మొద్దు.

**-మల్లికార్జున్‌రెడ్డి, రైతు, మానవపాడు**

## పారిన మడే పారుతుండే..



గతంలో కరెంట్ కష్టాలు చెప్పనలవి కాదు. కరెంటు ఎప్పుడొస్తదో ఎప్పుడు పోతదో తెలిసేది కాదు. త్రీఫేజ్ కరెంట్ ఉదయం, రాత్రి రెండు విడతల్లో ఉండేది. ఆ కరెంట్ కూడా ఐదు, పదినిమిషాలకోసారి వచ్చి పోయేది. దీంతో పంటచేలలో మడులపై వదిలిన నీరు పారిన చోటనే పారి పొలం మడి పూర్తిగా తడుకముందే కరెంట్ పోయేది. ఒక్కోసారి కరెంట్ మోటార్ వద్దురా బాబు.. ఆయిల్ ఇంజన్ వేసుకొందామా అని అనిపించేంది. ముఖ్యంగా ఉల్లి నాటు వేయాలంటే ఆయిల్ ఇంజన్ వేసుకోవాల్సిందే. లేకుంటే నారు పీకి కూలీలను పిల్చుకొని మడులను నీరు తడిపి నాటు వేసి ఆ తర్వాత ఫుల్ తడి పెట్టేవాళ్లం. ఇచ్చిన కొద్దిపాటి కరెంట్ నాణ్యతలేక మోటర్లు పదేపదే కాలిపోతూ ఎన్నో ఇబ్బందులు పడ్డాం. ఒక్కోసారి పంటలు కీలక దశలో ఉన్నప్పుడు మోటర్లు కాలిపోయి తీవ్రనష్టాలు చవిచూశాం. చాలామంది రైతులు ఇబ్బందులు లేకుండా బావిపై డీజిల్ ఇంజన్‌ను ఏర్పాటు చేసుకునేవారు. కానీ ప్రస్తుత పరిస్థితులు మారాయి. బీఆర్‌ఎస్ ప్రభుత్వం వచ్చింది. చిన్న గ్రామమైనా మా ఊళ్లో విద్యుత్ సబ్‌స్టేషన్ ఏర్పాటు చేశారు. సంతోషంగా సాగు చేసుకుంటున్నం.

**- శ్రీను, దువాసిపల్లె, ఇటిక్యాల మండలం**

## ముప్పై ఏండ్లు మోటర్లకు రిపేర్ చేశా..



ముప్పై ఏండ్లుగా శాంతినగర్‌లో మోటర్లకు మరమ్మతులు చేస్తున్నా. తెలంగాణ రాష్ట్రం రాక ముందు కరెంటు కోతలు, లో వోల్టేజీ సమస్య ఉండె. నా వద్ద నలుగురు పనివాళ్లు ఉండేటోళ్లు. అందరం తలోదిక్కుకు వెళ్లి మోటర్లకు మర్మమతులు చేసేవాళ్లం.. అస్సలు విశ్రాంతి దొరికేది కాదు. లో వోల్టేజీ సమస్య వల్ల వారం తిరగక ముందే మోటర్లు కాలిపోయిన సందర్భాలు చాలా ఉన్నాయి. పండుగలకు కూడా రైతులు మమ్మల్ని మా ఊళ్లకు పోనిచ్చేవారు కాదు. మోటర్లు రిపేరు చేస్తుంటే రైతులు మా షాపుల వద్ద రాత్రింబవళ్లు పడిగాపులు కాసేటోళ్లు. కానీ తెలంగాణ ప్రభుత్వం వచ్చాక నాణ్యమైన 24 గంటల కరెంటు, వోల్టేజీ సమస్యలేకుండా ఉచిత కరెంటు అందిస్తుండటంతో కాలిపోయే మోటర్ల సంఖ్య తగ్గిపోయింది. అప్పుడు కరెంటు కోసం రైతులు ఎదురు చూసేటోళ్లు. కరెంటు రాగానే ఒకేసారి మోటర్లు ఆన్ చేస్తే ట్రాన్స్‌ఫార్మర్లపై భారం పడి కరెంటు నిలబడేది కాదు. చివరకు తుంగభద్రానది ఒడ్డున ఉన్న పొలాలు కూడా ఎండిపోయేవి. 10హెచ్‌పీ మోటర్లు నదులు, చెరువుల నుంచి తోడుకోవడానికి పనికొస్తయి. రైతుల బోర్లకు 5హెచ్‌పీ సరిపోతుంది. ఏది ఏమైనా ఇప్పుడు మాతో వర్కర్లు లేరు. చివరికి పనులు లేక షాప్ బాడుగలు కూడా ఎల్లడంలేదు.

**-వేదకుమార్‌రెడ్డి, శాంతినగర్, మోటర్ మెకానిక్**

## అమ్మ పెట్టదు.. అడుక్కోనియ్యదు అన్నట్లుంది..



అమ్మ పెట్టదు.. అడుక్కోనియ్యదు అన్నట్టుగా కాంగ్రెసోళ్లు ఉచిత విద్యుత్ ఇయ్యరు, మరొకరిని ఇయ్యనియ్యరు. బీఆర్‌ఎస్ ప్రభుత్వం వ్యవసాయానికి 24 గంటల ఉచిత నాణ్యమైన విద్యుత్ ఇస్తుంది. మీరు మూడు గంటలే చాలంటున్నరు. మూడు గంటల టైంలో రైతులంతా ఒకేసారి మోటర్లు ఆన్ చేస్తే ట్రాన్స్‌పార్మర్లపై లోడ్ పడుతుంది. అవి కాలిపోతే ఎడ్లబండ్ల మీద ఎత్తుకపోయి కరెంటు ఆపీస్ సుట్టూ తిరగాలె. కరెంటు 24 గంటలు ఇస్తే ఎవరికి అవసరం ఉన్నపుడు వారు మోటర్లు ఆన్ చేసి నీరు పారిచ్చుకుంటరు. ట్రాన్స్‌ఫార్మర్‌పై కూడా లోడ్ పడదు. పది హెచ్‌పీ మోటర్ కొనుక్కునే స్థాయి అందరి రైతులకెక్కడిది. ఆ మోటార్లు ఆన్ చేస్తే భూమిలో సరిపడినన్ని నీళ్లు అందడం అసాధ్యం. ఒక వాయికె సరిపోతుంది. రెండవ వాయి నీరు పారిచ్చుకోవాలంటే ఆగాల్సి వస్తది. అంతవరకు పంటలు ఎండిపోతయి. 24 గంటలు కరెంటు ఇవ్వడమే కరెక్టు. ఇచ్చెటోళ్ళను గబ్బు పట్టియ్యొద్దు. కేసీఆర్ గవర్నమెంట్ మంచి పథకాలు పెట్టింది. వాటికి తిరుగు లేదు. అంతకు మించి ఏమైనా చేయాలనుకుంటే చెప్పండి. అంతే కాని కరెంటు ఇచ్చెటోళ్లను ఇయ్యొద్దని చెప్పొద్దు. ఇది మంచి పద్ధతి కాదు. అధికారం కోసం లేనిపోని, సాధ్యం కాని మాటలు చెప్పొద్దు.

**-లింగన్న, సంకాపురం, అయిజ మండలం**

## మూడుగంటల కరెంట్ ఎట్లయితది..



కాంగ్రెస్ సర్కారొస్తే మూడు గంటలు కరెం టిస్తమంటున్న రు. 24 గంటల కరెంట్ ఇస్తున్న బీఆర్‌ఎస్ సర్కారును కాదని కాంగ్రెసొళ్లకు ఓట్లెట్ల ఏస్తం. మూడు గంటల కరెంట్ ఎట్లయితది. ఎక్కడో వేసిన బోర్ల నుంచి నీళ్లు పొలాలకు చేరేలోగా మూడు గంటలయితది. కరెంట్ పోతే నీళ్లు ఎట్లపా రబెట్టా లి. ఎనకటికి కరెంట్ లేక ఎంత కష్టపడ్డామో.. ఇప్ప డు అంత ఈజీగా నీళ్లు పెట్టి పంటలు పండిస్తున్నం. సీఎం కేసీఆర్ వచ్చిన పదేళ్లలో కరెంట్ కోసం తిప్పలు పడలేదు. 10హెచ్‌పీ మోటర్లు పెట్టుకోండని చెబుతున్న కాంగ్రెసొళ్లు మోటర్లు పెట్టుకునేందుకు రూ.లక్ష ఎవ రిస్తరు. నీళ్లున్న ప్రతి రైతు 10హెచ్‌పీ మోటర్లు పెట్టుకుంటే బోర్లలో నీళ్లు తగ్గిపోయి మోటర్లు, ట్రాన్స్‌ఫార్మర్లు కాలిపో తయ్. రైతులను నట్టేట మోసం చేసేందుకే కాంగ్రెసోళ్లు కుట్రలు చేస్తున్నరు. రైతులకు లాభం చేసే పనులు చేయాలే కాని, ముప్పేట ముంచే ఆలోచనలు మానుకోవాలి. మూడు గంటల కరెంట్ అంటే రైతులు ఆగమైతరు. తెలంగాణ ప్రభుత్వం 24 గంటల కరెంట్ ఇస్తుండటంతో 5హెచ్‌పీ మోట ర్లతో నీళ్లు చక్కగా పారిస్తున్నం.

**- పాపన్న, రైతు, ఉత్తనూర్, అయిజ మండలం**